గ్రామాలు స్వచ్ఛంగుండాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 2 : రానున్న బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలను దృష్టిలో ఉంచుకుని గ్రామాలు స్వచ్ఛతలో మెరుగాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, కార్యదర్శులు, ప్రత్యేకాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. పండుగల వరకు గ్రామ కూడళ్లు అందంగా ముస్తాబు చేయాలని శానిటేషన్ పనుల్లో రాజీపడవద్దని సూచించారు. మూడు మండలాల్లో 5017 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులొస్తే 857 పరిష్కారమైనట్లు అధికారుల ద్వారా తెలుసుకుని మిగతా వాటిని కూడా పరిష్కరించాలని తెలిపారు. ఇక్కడ తహసీల్దార్లు రాంచందర్, సురేశ్, మారుతిరెడ్డి, ఎంపీడీవోలు సత్తయ్య, రాజేందర్, రఘురాం, ఎంపీవోలు రాజు, బీరయ్య, వాజిద్ ఉన్నారు.

కార్యదర్శిని వివరాలడుతున్న కలెక్టర్

తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదే

- యూపీ ఫారెస్టు కార్పొరేషన్ రిటైర్డ్ డీఎల్ఎం లక్ష్మీరాజం
- గర్జనపల్లిలో డీఎస్సీ అర్హత సాధించిన యువకులకు సన్మానం

వీర్నపల్లి, అక్టోబర్ 2 : తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదేనని ఉత్తరప్రదేశ్ ఫారెస్టు కార్పొరేషన్ రిటైర్డ్ డీఎల్ఎం తాళ్ల లక్ష్మీరాజం అన్నారు. మండలంలోని గర్జనపల్లిలో ఏర్పాటు చేసిన భోగ్ కార్యక్రమానికి ఐపీఎస్ అధికారి భూక్యా రాందెడ్డినాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రుల కృషితోనే మనం ఈ స్థాయికి వచ్చామనే విషయం యువత గుర్తుంచుకోవాలని సూచించారు. గర్జనపల్లి అంటేనే ప్రభుత్వ ఉద్యోగాలకు మారుపేరుగా ఉండేదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం తల్లిదండ్రుల సంక్షేమం, కర్మఫలితం, పుణ్యప్రాప్తి, పాపభీతి ప్రవచనలను వివరించారు. డీఎస్సీలో అర్హత సాధించిన యువకులను శాలువాతో సన్మానించారు. మాజీ సర్పంచ్ రవినాయక్, నేతలు నవీన్, జగన్, ఉపాధ్యాయుడు దేవేందర్ ఉన్నారు.

మొక్క నాటుతున్న లక్ష్మీరాజం

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోలో ఆటలో ప్రతిభ

వేములవాడ రూరల్, అక్టోబర్ 2: వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి చెందిన బండి అభినయ్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోలోలో ప్రతిభ చాటాడు. గంగాధర మండలం కురిక్యాలలోని ఎస్సార్ కాలేజీలో జరిగిన సైక్లింగ్ పోలో ఆటలో రాష్ట్రస్థాయిలో సీనియర్స్ బాయ్స్‌తో మూడో స్థానంలో నిలిచాడు. ప్రతిభ చూపిన బండి అభినయ్‌ను గ్రామస్తులు, క్రీడాకారులు అభినందించారు.

పోటీల్లో సత్తా చాటిన బండి అభినయ్

ఎంగిలి పూల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. ఊరూరా ఆడ బిడ్డల ఆటపాటలతో పూల పండుగ బుధవారం వైభవంగా నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. పాటలతో వీధులు, మై దానాలు హోరెత్తగా ఆ ప్రాంతమంతా పూలవనాన్ని తలపించింది. డీజేలో పాటలకు అనుగుణంగా యువతులు కోలాటాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

సిరిసిల్ల టౌన్ : బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వేములవాడ టౌన్ : బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళలు

ఒక్కేసి, పువ్వేసి చందమామ

- మొదటి రోజు అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు
- కనుల పండువలా కనిపించిన రాజన్న ఆలయ పరిసరాలు

బోయినపల్లి /వేములవాడ రూరల్/కోనరావుపేట/ఇల్లంతకుంట /ముస్తాబాద్/సిరిసిల్ల రూరల్/ గంభీరావుపేట/చందుర్తి/ సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 2 : 'ఒక్కేసి పువ్వేసి సందమామ.. ఒక్క జామాయే సందమామ' 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో' అంటూ సాగిన పాటలతో బుధవారం బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. తొలిరోజు ఎంగిలిపూలతో వాకిళ్లన్నీ విరబూశాయి. కార్మిక క్షేత్రం పులకరించిపోయింది. వేములవాడ రూరల్, బోయినపల్లి మండలంలో ముస్తాబాద్, ఇల్లంతకుంట, కోనరావుపేట, గంభీరావుపేట మండలాలతోపాటు జిల్లా వ్యాప్తంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని మానేరు తీరంలో బతుకమ్మ ఘాట్ వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల వద్ద ఆడబిడ్డలు ఆడిపాడడం సద్దులను తలపించింది.

గంభీరావుపేట మండలంలో బతుకమ్మ ఘాట్లు, చెరువుల వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాట్లు చేయకపోవడంతో మహిళలు తీవ్ర అవస్థలు పడ్డారు. సిరిసిల్ల రూరల్ తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో అంధకారంలో జరుపుకున్నారు. బతుకమ్మ తెప్ప వద్ద విద్యుత్ లైట్లు కూడా లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు. టార్చిలైట్లు, సెల్‌ఫోన్ లైట్లతో బతుకమ్మ నిమజ్జనం చేశారు.

ఎటుచూసినా పూలోత్సవమే..

వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలో బుధవారం బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. రాజన్న ఆలయ పరిసరాలు, బతుకమ్మ తెప్పవద్ద కన్నుల పండువలా కనిపించాయి. పట్టణంలోని మెయిన్‌రోడ్, గాంధీనగర్, దేవాలయంవీధి, సుబ్రమణ్యంనగర్, భగవంతరావ్‌నగర్, మార్కండేయనగర్, మార్కెట్‌వీధుల నుంచి మహిళలు బతుకమ్మలను కూడళ్లలో పెట్టి బతుకమ్మ పాటలు పాడారు. రాజన్న ఆలయ ప్రాంగణంలో ఎటు చూసినా పండుగ వాతావరణం కనిపించింది. అనంతరం ఆలయ ధర్మగుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ముత్తైదువులు సత్తుపిండిని వాయినంగా ఇచ్చుకున్నారు. పట్టణంలోని పలు వీధుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, ఇన్‌చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి ఇబ్బందులు కలుగకుండా వీధుల్లో హైమాస్‌లైట్లను ఏర్పాటు చేశారు. ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సీఐ వీరప్రసాద్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణంలోని సాయినగర్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసం వద్ద మొదటి రోజు విప్ సతీమణి మాజీ జడ్పీటీసీ ఆది వనజ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడారు. పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను మూలవాగులో నిమజ్జనం చేశారు. పాఠశాల ప్రధానాచార్యులు చిలుక గట్టు, పాఠశాల ఉపాధ్యక్షుడు గంప రమేశ్, కార్యదర్శి మధు పాల్గొన్నారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ప్రధాన కూడల్లో మహిళలు ఒకచోట చేరి బతుకమ్మ పాటలతో హోరెత్తించారు.

గంభీరావుపేట : బతుకమ్మ ఆడుతున్న రెడ్డి సంఘ మహిళలు

వేములవాడ టౌన్ : బతుకమ్మలతో విప్ ఆది శ్రీనివాస్, వనజ దంపతులు

వేములవాడ టౌన్ : సాయినగర్ వీధిలో..

కోనరావుపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ముస్తాబాద్‌లో..

ఇల్లంతకుంట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

బోయినపల్లి, అక్టోబర్ 2 : దేశాయిపల్లి వరదకాలువలో రైతు నాగుల కిషన్ (34) విద్యుత్‌షాక్‌తో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కొదురుపాకకు చెందిన నాగుల కిషన్ దేశాయిపల్లిలో వ్యవసాయ భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. మంగళవారం విద్యుత్‌షాక్‌తో వరద కాల్వలో పడగా బుధవారం మృతదేహం లభించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

ONE SITTING FOR DISCONTINUED STUDENTS
Direct 10th, Inter:- MPC/M.BIPC/ BIPC/ MEC /CEC/ HEC Degree:- BA/BCOM/ BSC / BBA/ BBM/ BCA /B.ED /B.Tech. PG:- M.A / M.COM/ MSC/ MBA / MCA & M.Tech All the courses are recognized under all private & Govt Universities.
Contact No: 9490577501

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

జిల్లాలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఊరూరా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ , ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, ప్రముఖులు ఆయన సేవలను కొనియాడారు.

నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

ఎల్లారెడ్డిపేట /గంభీరావుపేట /రుద్రంగి/బోయినపల్లి /కోనరావుపేట/ చందుర్తి/ వేములవాడ రూరల్/వేములవాడ/ముస్తాబాద్/వీర్నపల్లి /ఇల్లంతకుంట/తెలంగాణ చౌక్/కలెక్టరేట్/ సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 2: సిరిసిల్ల పట్టణంలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ చౌరస్తాలోని మహాత్మాగాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, మ్యాన రవి, సత్తార్, తదితరులు ఉన్నారు. కలెక్టరేట్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మహాత్మాగాంధీ జయంతి వేడకులు నిర్వహించగా, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ చౌక్‌లోని జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎస్పీ అఖిల్ మహాజన్ నివాళులర్పించారు. డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ శ్రీనివాస్, ఆర్ఐ మధుకర్, యాదగిరి, రమేశ్ ఉన్నారు. ఇల్లంతకుంటలో గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు, వర్తక సంఘం నాయకులు పూల మాలలు వేశారు. వర్తక సంఘం అధ్యక్షుడు రామచంద్రం, శంకర్, వేణు, రాంకిషన్, లక్ష్మణ్, దినేశ్, మురళి, రాము, వెంకన్న, రాజు పాల్గొన్నారు. వీర్నపల్లి తహసీల్, మండల పరిషత్ సెస్ కార్యాలయాల్లో తహసీల్దార్ మారుతీరెడ్డి, ఎంపీడీవో రఘురాం, సెస్ డైరెక్టర్ మల్లేశం గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ముస్తాబాద్‌లో గాంధీజీ విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాలు, యువజన సంఘాల నాయకులు నివాళులర్పించారు. మొర్రాయిపల్లెలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వేములవాడలోని గాంధీనగర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కూడా ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మెరుగైన సేవలు అందించిన వేములవాడ మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ప్రభుత్వ విప్, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి 30 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అవోపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో వేములవాడ గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ఏరియా దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆమెటి శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ మద్ది సత్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ పెంచలయ్య, డాక్టర్ అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు సిద్ధం శెట్టి వేణు, రేగురి అశోక్, మాడిశెట్టి కృపాల్, మాడిశెట్టి మహేశ్, కముటాల శివకుమార్, కటకం శ్రీనివాస్, నరాల శ్రీనివాస్, దైత సతీశ్, మణికంఠ ఉన్నారు. వేములవాడ, వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంతో పాటు పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో మల్హోత్రా, శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. చందుర్తి గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నాయకుడు గొట్టే ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోనరావుపేట మండలంలోని ధర్మారం, సుద్దాల గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు పాషా, నేతలు పాల్గొన్నారు. బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి కార్యదర్శులు ప్రత్యేకాధికారులు పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో జయశీల పాల్గొన్నారు. రుద్రంగితో పాటు మానాల, గిరిజన గ్రామాల్లో అధికారులు, నాయకులు గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. మండల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అశోక్ సిబ్బందితో కలిసి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాలను అధికారులు, నేతలు కలిసి నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజవీర్, పురోహితులు పార్థసారథిశర్మ, నేతలు కోట లింగం, శనిగరం శంకర్, అక్కపల్లి బాలయ్య, ప్రభాకర్, రాజశేఖర్, మల్లయ్య పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గాంధీ జయంతిని ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి పూలమాలలు వేశారు. జడ్పీటీసీ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, బీఆర్ఎస్ నేతలు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిరిసిల్ల టౌన్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

వేములవాడ: నివాళులర్పిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, నాయకులు

కలెక్టరేట్ : నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

తెలంగాణ చౌక్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ముస్తాబాద్ : మొర్రాయిపల్లెలో మహాత్ముడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నేటి నుంచి రాజన్న ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 2 : వేములవాడ రాజన్న ఆలయంలో నేటి నుంచి 12వ తేదీ శనివారం వరకు శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. దీంతో రాజన్న ఆలయం విద్యుద్దీపాల నడుమ దేదీప్యమానంగా వెలుగొందుతున్నది. అమ్మవారు తొమ్మిది రోజులపాటు తొమ్మిది అలంకారాల్లో రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు నమిలకొండ ఉమేశ్ తెలిపారు. 11వ తేదీ శుక్రవారం రాత్రి ఆలయ ధర్మగుండంలో తెప్పోత్సవం నిర్వహిస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు.

అలంకరించిన అమ్మవారు

మానాల వీడీసీ నూతన కార్యవర్గం

రుద్రంగి, అక్టోబర్ 2: రుద్రంగి మండలం మానాల వీడీసీ నూతన కార్యవర్గాన్ని బుధవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మానాల గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మానాల వీడీసీ అధ్యక్షుడిగా అంగారాకుల మహేశ్, ఉపాధ్యక్షులుగా బుర్ర నారాయణ, లాకావత్ బాలును ఎన్నుకున్నట్లు మానాల వీడీసీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎలేటి చిన్నారెడ్డి, నాయకులు జక్కు మోహన్, తూం జలపతి, కొమ్ముల రవీందర్, లక్కాకుల రమేశ్, జక్కు లింగారెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

ఇల్లంతకుంట, అక్టోబర్ 2 : దుర్గా మాత నవరాత్రోత్సవాల సందర్భంగా ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలు ముగిసే వరకు ఉత్సవ కమిటీలే బాధ్యత వహించాలన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 2: తంగళ్లపల్లి మండలం పద్మనగర్ శివారులో మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ, ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాలను ఠాణకు తరలించి, సీజ్ చేశారు. శివరాత్రి రాజు, కే బాలకిషన్, కంచర్ల బాలరాజుపై కేసు నమోదు చేసి, బుధవారం రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన రైతు బిడ్డ

కోనరావుపేట, అక్టోబర్ 2: పల్లిమక్తకు చెందిన కదిరె దుర్గారెడ్డి, పద్మ దంపతుల పెద్ద కొడుకు విష్ణువర్ధన్‌రెడ్డి ఎంబీబీస్ సీటు సాధించాడు. వ్యవసాయం కుటుంబం నుంచి వచ్చిన విష్ణువర్ధన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివాడు. నీట్‌లో 585 మార్కులు సాధించి, సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో సీటు పొందాడు.

పరిశుభ్రత మనందరి బాధ్యత

వేములవాడ, అక్టోబర్ 2: పరిశుభ్రత మన అందరి బాధ్యతని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వేములవాడ అంబేద్కర్‌నగర్‌లో స్వచ్ఛ భారత్‌లో భాగంగా రహదారులను శుభ్రం చేశారు.

బతుకమ్మ, దసరాకు ప్రత్యేక బస్సులు

తెలంగాణచౌక్, అక్టోబర్ 2 : ఈ నెల 10 బతుకమ్మ, 12 దసరా నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నది. ప్రయాణికుల రద్దీ అనుగుణంగా అన్ని రూట్లలో బస్సులను ఏర్పాటు చేస్తున్నది. ప్రధానంగా హైదరాబాద్ – కరీంనగర్‌కు బుధవారం నుంచి 11 తేదీ వరకు 680 బస్సులను, అలాగే కరీంనగర్ –హైదరాబాద్‌కు 12 తేదీ నుంచి 21 తేదీ వరకు 850 బస్సులను నడిపించనున్నది. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ప్రయాణికుల రద్దీ పర్యవేక్షణ, సిబ్బందిని సమన్వయం డిప్యూటీఆర్ఎం భూపతిరెడ్డి పర్యవేక్షిస్తారు. ప్రత్యేక బస్సులకు అదనపు చార్జీలు ఉండవని, ప్రయాణికులు ఆన్‌లైన్‌లో ముందస్తు బుక్ చేసుకోవచ్చని ఆర్ఎం సుచరిత తెలిపారు.

వృద్ధాశ్రమంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 2 : తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. వృద్ధులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మమత, సుమేరియా, మమత, మంజుల తదతరులు ఉన్నారు.

బతుకమ్మలతో వృద్ధులు

లక్ష్మీపూర్‌లో అంధకారంలోనే బతుకమ్మ వేడుకలు

పండుగ పూట మహిళకు గాయాలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 2 : తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో బుధవారం ఎంగిల పూల బతుకమ్మ వేడుకలను అంధకారంలో జరుపుకున్నారు. బతుకమ్మ తెప్ప వద్ద గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో పాటు విద్యుత్ లైట్లు కూడా లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కనుకవ్వ అనే మహిళ కింద పడి గాయాలపాలైంది. టార్చిలైట్లు, సెల్‌ఫోన్ లైట్లతో బతుకమ్మ నిమజ్జనం చేయడం గమనార్హం. సరైన ఏర్పాట్లు చేయని అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గాయపడ్డ మహిళ